# పరంపర

మూలం: బెర్ట్రాండ్ రసెల్ · తెలుగు ఎమ్. పార్థసారథి

భర్తతో కలిసి అంటార్కిటిక్ ప్రాంతంలో పరిశోధనల కోసం వెళ్ళిన మిసెస్ డెబోరా ఆస్గర్డ్ స్నానం చేసి గుహలో నిల్చున్నప్పుడు ఓ భయంకరమైన శబ్దం వినిపించింది. ఆ వెంటనే తాము వచ్చిన పడవ మాయమై పోయింది. పరిసరాలన్నీ శూన్యంగా మారిపోయాయి. వెంటవచ్చిన యితర పరిశోధకులంతా మరణించారు. తనున్న గుహ గోడలకు సీసంతో పూడడంవల్లనే తనింకా బ్రతికివున్నట్టు తెలుసుకొంది. రోజులు తరబడి వెదికింది. కాని ఎక్కడా మనిషిజాడ లేదు. తను తప్ప మానవ జాతంతా ధ్వంసమై పోయిందని గ్రహించింది.

అతిసనాతనమైన కుటుంబంలో పుట్టి, అతి కఠినమైన శిక్షణయిచ్చే స్కూళ్ళలో చదువుకున్న తను యిప్పుడు మానవ నీతి సూత్రాలేవీ అక్కర్లేని పరిస్థితిలో వుంది. తను గర్భవతి, క్షేమంగా శిశు జననమయ్యేట్టు చూడటం తన బాధ్యత కాని ఆ తర్వాత? పుట్టబోయే బిడ్డ ఆడపిల్లయితే మానవజాతి యింక ఎక్కువ రోజులు మనదు. కాని మగపిల్లవాడయితే? ఆ తర్వాతి పరిణామం వెంటనే వూహించ దలచుకోక నీళ్ళాడిందాకా దాన్ని గురించి ఆలోచించటం వాయిదా వేసుకుంది. నెలలు నిండేక మగపిల్లవాడే పుట్టాడు. ఆడం (Adam) కు పుట్టిన కొడుకులూ, కూతుళ్ళూ ఏం చేసి వుంటారో ఆలోచించింది. ఏది ఏమైనా మానవజాతి పరంపరను కొనసాగించటం తన పవిత్ర కర్తవ్య మనుకుంది. యుక్త వయస్సు వచ్చేదాకా కొడుకును మంచి శిక్షణలో, విధినిర్వహణ దీక్షతో పెంచింది.

కాని యిది కొత్తరకం విధి నిర్వహణ. తాను వృద్ధురాలయ్యేలోగా మరో మానవ బీజం ఈ భూమ్మీద పడాలి. కొడుకు, తల్లి వాదన నంగీకరించి, కొంత బాధాకరమైనా తనవిధి నిర్వర్తించాడు. అతడికి జంతువుల సాంగత్యంలో వున్న ఆనందం తల్లిని చూస్తే ఎప్పుడూ లేదు. ఆమె అంటేనే అసహ్యం. గర్భం ధరించిన తర్వాత ఆమెలో మళ్ళీ సందిగ్ధత ప్రవేశించింది తనింక మళ్ళీ కనలేదు. వయసు దాటిపోయింది. ఇదే చివరిసారి. ఈసారి సంతానం గనక మగపిల్లవాడైతే తన త్యాగమంతా వృధా ఐపోతుంది. కాని అదృష్టవశాత్తూ కవలలు—ఆడా, మగా—పుట్టారు. ఇంక మానవ పరంపరను అభివృద్ధిచేసే బాధ్యత వీళ్ళమీద వుంది అనుకుందావిడ.

అయిష్టంగా తన బాధ్యత నిర్వర్తించిన కొడుకు అడవిలో జంతువులతో క్రీడించ సాగాడు. కాని తల్లి కోరిక మీద ఏడాదికోసారి వచ్చి అంతా సవ్యంగానే వుందేమో చూసి వెడుతుండేవాడు. ఎందుకంటే ఒకవేళ పుట్టిన మగపిల్లాడు గనుక మరణిస్తే బాధ్యత మళ్ళీ తన మీద పడుతుంది.

కవల లిద్దరూ యుక్తవయస్కులైన సమయంలో — ఓనాడు, హఠాత్తుగా ఎదుటవచ్చి నిల్చిన కొత్తవ్యక్తిని చూసి ఆశ్చర్యపడింది డెబోరా.

"ఏమిటి? ఎలావున్నావు? బావున్నావా?" అంటూ పలకరించుకున్నారిద్దరూ. తమ పేర్లూ, యింటి పేర్లూ చెప్పుకున్నారు. ఇద్దరూ బంధువులేననీ, ఆమె తన పెత్తల్లి

తల్లి అనీ తెలుసుకున్నాడతడు.

యాభై ఏళ్ళక్రితం ఒక అణ్వస్త్ర ప్రమాదంవల్ల ఉత్తర దక్షిణ అమెరికా ప్రాంతమంతా మరుభూమిగా మారి-



నప్పుడు, ఆమె అక్కడ తప్పిపోయింది. అణుధార్మికశక్తి తీవ్రత తగ్గిన తర్వాత ఈ ప్రాంతానికి వచ్చిన తొలి మానవుడు తనే. ఐతే అతడికి తన పెత్తల్లి అలవాట్లు వింతగా కనిపించాయి. యాభై ఏళ్ళు ఒంటరిగా గడపటంవల్ల ఆమె కొన్ని పనులు చాటుగా చెయ్యాల్సి వుంటుందన్న విషయమే మరచిపోయింది. కవేలల్ని చూసి వాళ్ళ జన్మవృత్తాంత మడిగాడు.

ఆ రహస్యమేదో ఆమె చెప్పగా విని, జుగుప్సతో మొహం చిట్లించాడు. ఏది ఏమైనా మళ్ళీ ఆమెను తమ వూరికి, బోస్టన్‌కు, వచ్చెయ్యమని కోరాడు. ఆమె మొదట నిరాకరించింది. అతడు తిరిగి వెళ్ళి ఆ వార్త వూళ్ళో చెప్పగా, అక్కడి ప్రకృతి ధర్మాచరణ మహిళామండలి సభ్యురాండ్రైన సంపన్న గృహిణులు ఆమె వింత అనుభవాలను తమ క్లబ్బులో మాట్లాడించాలనుకున్నారు. చివరికి ఆమె మనస్విని, ప్రముఖ ఆంత్రోపాలజిస్టులయిన మిస్ పెగ్గీ ఫీల్డ్ గార్ని ఆమెను బ్రతిమాలి, మభ్యపెట్టి తీసుకురమ్మని పంపారు. ఆంత్రోపాలజిస్టు డెబోరాకు ఏవో కబుర్లు చెప్పింది. పాత

దృశ్యాలు, సంఘటనలు జ్ఞాపకం చేసింది. ఎందరు సంపన్న మహిళలు ఆమె అనుభవాలు వినటం కోసం కాచుక్కుచున్నారో చెప్పింది యాభై ఏళ్ళక్రితం ముసలాళ్ళు తొడుక్కునే గుడ్డలు తొడిగింది. అవి తొడుక్కున్న డెబోరాకు తన బంధువులూ, పూర్వీకులూ జ్ఞాపకం వచ్చారు

డెబోరా ఆగమనం, అపూర్వ్, ముఖ్యంగా ఆక్లబ్బు చరిత్రలో అతి ముఖ్యమైన రోజు. స్టేజీ ఎక్కి మాట్లాడబోతూ డెబోరా, భయంతో ప్రకృతి కార్యాల్ని కొన్నింటిని అక్కడే నిర్వర్తించింది. అసహ్యంతో సభాధ్యక్షురాలు మూర్ఛపోయింది అనాగరికమైన ఆమె అలవాట్లూ, తన సంతానంతోనే తను పెట్టుకున్న ఆమె లైంగిక సంబంధాలూ వాళ్ళకు భరించ లేనివిగా తయారైనాయి. ఈమెను మాట్లాడించడం కన్నా, ఆ ఆంత్రోపాలజిస్టు ఈమెను తనింట్లోనే పెట్టుకుని పరిశోధనలు చెయ్యటం మంచిదని నిర్ణయించారు

కానీ ఆమెయాభై ఏళ్ళ జీవనసరళి మారలేదు. కొత్త పరిస్థితులకు అలవాటు పడలేక అతి దయనీయంగా మరణించింది డెబోరా.

ఆమె కొడుకు మళ్ళీ అరణ్యాల్లోకి పారిపోయాడు. మానవజాతిని వృద్ధి చేసే పవిత్ర విధి నిర్వహణ దీక్షలో పెరిగిన కవలల్ని సభ్య జీవనానికి శత్రువులుగా నిర్ణయించి చంపేశారు.


100ml బాటిలు కొని

87 పైసలు ఆదా చేసుకోండి

'క్రివేణి' ఇంకు

ఇప్పుడు లాభకరమైన ప్యాకింగులో
100ml పాలిథీన్ బాటిల్సులో దొరుకుచున్నది.
100ml బాటిలు 1కి వెల రు 2-80
60ml బాటిలు 1కి వెల రు 2-20
(స్థానిక పన్నులు అదనం)
వినియోగదార్ల లాభమునకుగాను ప్రకటించుచున్నాము.




తయారు చేయువారు :

కృష్ణవేణి ఇంకు ఫ్యాక్టరీ

751, తిరువ తియూరు హైరోడ్, మద్రాసు-600081